బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

సైదాపూర్ : అమ్మనగుర్తి లో పార్టీలో చేరుతున్న వారికి బీఆర్ఎస్ కండువా కప్పుతున్న యువనేత ఇంద్రనీల్

- హుస్నాబాద్ అభ్యర్థి సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- పార్టీ యూత్ రాష్ట్ర నాయకుడు వొడితల ఇంద్రనీల్ బాబు

సైదాపూర్, నవంబర్5: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ యూత్ రాష్ట్ర నాయకుడు వొడితల ఇంద్రనీల్‌బాబు అన్నారు. మండలంలోని బొమ్మకల్, నల్లానిరామయ్యపల్లి, అమ్మనగుర్తి, రాంచంద్రాపూర్, ఎలబోతారం, తదితర గ్రామాల్లో ఆదివారం బూత్ కమిటీ సమావేశాలు నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. పార్టీకి కార్యకర్తలే బలం అన్నారు. అందరూ ఐక్యంగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. బూత్ కమిటీల వారీగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించాలన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధివెందిందన్నారు. గత రెండు సార్లు అందరి అభిమానంతో ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్ విజయం సాధించారన్నారు. గ్రామాల వారీగా పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

అమ్మనగుర్తిలో బీఆర్ఎస్‌లో చేరిక

అమ్మనగుర్తి గ్రామానికి చెందిన 20మంది వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరగా, వారికి వొడితల ఇంద్రనీల్‌బాబు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభ్యర్థి విజయానికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకట రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొండ గణేశ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు చందా శ్రీనివాస్, మ్యాకల శిరీషామకుందరెడ్డి, మిడిదొడ్డి సరితారమేశ్, చిట్టి ప్రత్యూష, రేగుల సుమలతాఅశోక్, ఎంపీటీసీ ఏరుకొండ ఇందిరా సుధీర్, దిశ కమిటీ సభ్యురాలు ఓరుగంటి దేవేంద్ర, సీనియర్ నాయకులు ముత్యాల వీరారెడ్డి, రాయిశెట్టి చంద్రయ్య, ఎల్కపల్లి రవీందర్, మాదం స్వామి, తాళ్లపల్లి నరేశ్, దూల సురేశ్, సుద్దాల నర్సింగ్, గోనెల శ్రీనివాస్, ఆడెపు శివకుమార్, రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి

చిగురుమామిడి, నవంబర్ 5:: సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీపీ వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, గ్రామాధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్, మాజీ ఎంపీపీ ఆకవరం భవాని, మహిళా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అరుణ, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, ఉప సర్పంచ్ ముక్కెర పద్మ తదితరులున్నారు.

చిగురుమామిడిలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎంపీపీ వినీతాశ్రీనివాస్ రెడ్డి

గ్రామాల్లో కదలిన గులాబీ దండు

- హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం
- బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కు మద్దతుగా తరలివస్తున్న జనం

హుస్నాబాద్, నవంబర్ 5 : హుస్నాబాద్ నియోజకవర్గంలో గులాబీ దండు కదిలింది. నియోజకవర్గంలోని ఏడు మండలాలతోపాటు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఒకవైపు ఎమ్మెల్యే వివిధ మండలాల్లో ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మండల అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. హుస్నాబాద్ పట్టణంలోని వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ వార్డు ఇన్‌చార్జి ఆధ్వర్యంలో మొదటి దశ ఇంటింటి ప్రచారం పూర్తిచేశారు. మచ్చలేని నాయకుడు సతీశ్‌కుమద్దతుగా ప్రజలు ప్రచారంలో భాగస్వాములవుతున్నారు. ఆయా గ్రామాల్లో సతీశ్‌కుమార్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తామని తీర్మానాలుచేస్తున్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే..

ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే అక్కన్నపేట మండలంలోని 31 గ్రామ పంచాయతీలు, అనుబంధ గ్రామాలు, గిరిజన తండాల్లో మొదటి దశ ప్రచారం పూర్తి చేశారు. హుస్నాబాద్, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో 50శాతం మొదటిదశ ప్రచారం పూర్తయింది. దాదాపు అన్ని మండలాల్లో మొదటి దశ ప్రచారం పూర్తి చేసి రెండోదశ ప్రచారాన్ని నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రత్యర్థి అభ్యర్థి ప్రచారం మొదలు కాకముందే బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్ ప్రచారంలో ముందున్నారు. ప్రజల నుంచి కూడా అనూహ్య స్పందన లభిస్తున్నది. హుస్నాబాద్ నియోజకవర్గంలో గులాబీ జెండా మూడోసారి రెపరెపలాడించేందుకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తమవంతు కృషిచేస్తున్నారు.

సైదాపూర్ మండలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

ఎక్లాస్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ కొత్త రాజిరెడ్డి, నాయకులు

ప్రచారం ముమ్మరం

సైదాపూర్, నవంబర్5: బీఆర్ఎస్ హుస్నాబాద్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎక్లాస్‌పూర్‌లో సర్పంచ్ కొత్త రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ చిక్కుల సంపత్, గ్రామశాఖ అధ్యక్షుడు కొంకట సంపత్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. కారుగుర్తుకు ఓటువేసి పార్టీ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి, మహేందర్, శ్రీకాంత్, హరీశ్, సాయి, పవన్‌శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన బీఆర్ఎస్ ప్రచారం

చిగురుమామిడి: ములుకనూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 5: మండలంలోని చిన్న ములుకనూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, ఉపాధ్యక్షుడు పెసరి రాజేశం, గ్రామాధ్యక్షుడు బుర్ర తిరుపతి, నాయకులు ముప్పిడి దేవేందర్ రెడ్డి, కయ్యం సారంగం, కొమురయ్య, మండల అబ్జర్వర్ గుండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సీతారాంపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సీఈవో

చిగురుమామిడి, నవంబర్ 5: చిగురుమామిడి వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని 12 గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో కార్యాలయ సీఈవో నర్సయ్య ఆదివారం ప్రారంభించారు. మండలంలోని రేకొండ, బొమ్మనపల్లి, ఉల్లంపల్లి, సుందరగిరి, కొండాపూర్, నవాబుపేట, గాగిరెడ్డిపల్లి, గునుకులపల్లి, ఓగులాపూర్, రామంచ, ముల్కనూర్, సీతారాంపూర్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ వెంటే నియోజకవర్గ ప్రజలు

బెజ్జంకి, నవంబర్ 5: బీఆర్ఎస్ వెంటే నియోజకవర్గ ప్రజలు ఉన్నారని, ప్రభుత్వంపై విశ్వాసంతోనే భారీసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండల కేంద్రంతో పాటు, బేగంపేట, రాంసాగర్, తలారివానిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, నాగరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు మద్దతుగా మండల కేంద్రంతోపాటు, పలు గ్రామాల్లో ఆదివారం నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేవక్కపల్లి, తోటపల్లి, వీరాపూర్, లక్ష్మీపూర్, గూడెం, బేగంపేట, వడ్లూర్, తలారివానిపల్లి గ్రామాలో నేడు రసమయి బాలకిషన్ రోడ్‌షో నిర్వహించనున్నట్లు మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి తెలిపారు.